## బడ్జెట్‌పై అడిషనల్ కలెక్టర్ అధికారులతో సమీక్ష



అడిషనల్ కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న కమిషనర్ వెంకన్న

**షాద్‌నగర్, జనవరి 27, (ప్రభాతవార్త) :** వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టేబోయే వార్షిక బడ్జెట్‌పై సమీక్ష నిర్వహించడానికి శనివారం రంగారెడ్డిజిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్‌కు స్థానిక మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కమీషనర్ వెంకన్నలు పూలకూండి అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ అధికారులు, సిబ్బందితో భవిష్యత్ బడ్జెట్ పై సమీక్ష నిర్వహించారు. వచ్చే వార్షిక బడ్జెట్‌లో ఎలాంటి అంశాలను పొందుపరిచారన్న నివేదికలు పూర్తిగా పరిశీలించి తగిన సూచనలు, సల హాలు అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి అందజేశారు. ఛైర్మన్ నరేందర్, అధికారులు ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్



వార్త

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన మండల సర్పంచ్‌లు



**బొంరాస్‌పేట్, జనవరి27, ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్‌లు శనివారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసి పూలబొకే, శాలువలతో సీఎంను సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కొడంగల్ నియో జకవర్గం నుండి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఎన్ని కకావడం చాలా సంతోషంగా ఉందని కొడంగల్ అభివృద్ధి కోసం కడాను ఏర్పాటుచేసి ప్రత్యేక అధికారిని నియా మించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహంతీపూర్ సర్పంచ్ మహి పాల్, కోత్తూర్ సర్పంచ్ మహేందర్, మాజీ సర్పంచ్ ప్రవీణ్, లగచర్ల సర్పంచ్ అనంతయ్య, లింగన్‌పల్లి సర్పంచ్ కాశప్ప, బోట్లోనితాండ సర్పంచ్ మేఘ్యానాయక్, ఎన్నమీదితాండ డాక్యనాయక్, మదన్‌పల్లి సర్పంచ్ నర్సిములురాజేశ్వరీ, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## త్వరలో కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

### అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షా

**కొడంగల్, జనవరి 27ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిత్యం వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలోనే కొడంగల్‌లో పర్యటించనున్నట్లు సమాచారం. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని కడా కార్యాలయంలో పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో అంతర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని కోస్గిలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేస్తు ప్రభుత్వం ఇదివరకే ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు కొడంగల్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ యునివర్శిటీ ఏర్పాటుకు సంభందించిన రాష్ట్ర ఆర్దికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రాణికుముదిని పర్యటించారు. కొడంగల్ పట్టణ శివారులోని ప్రభుత్వ భూములను జిల్లా కలెక్టర్‌తో కలిసి పరిశీలించారు. వీటితో పాటు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల్లో భాగంగా కొడంగల్, కోస్గిల్లో 100 పడకల ఆసుపత్రి, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, పార్కులు, ఇండోర్ స్టేడియం తదితర అభివృద్ధి పనులకు సంభందించి ఉన్నతాధికారులు పరిశీలించారు. అంతేగాక కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంభందించిన ప్రతిపాదనలను ఇటీవలే కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందించారు.

## టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

### సాయంత్రం వేళ ప్రతి రోజు ఉచితంగా స్నాక్స్ పంపిణీకి శ్రీకారం : మాజీ ఎంపిపి చంద్రశేఖర్‌యాదవ్



టెన్త్ విద్యార్థులకు ఉచితంగా స్నాక్స్ పంపిణీకి శ్రీకారం చుట్టిన శామీర్‌పేట మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్

**శామీర్‌పేట, జనవరి 27, ప్రభాతవార్త**

తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు పరీక్షలు ఉన్నందున ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున ప్రతి రోజు సాయంత్రం సమయంలో ఉచితంగ స్నాక్స్‌ను అందించటానికి శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ శ్రీకారం చుట్టారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగ మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్ మాట్లాడుతూ పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని కష్టపడి చదవాలని ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరు కూడ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఆయన సూచించారు. పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం వెంకటేశం, పాఠశాల ఉపాధ్యాయులు తిరమలేశ్, నాగశారద, అన్నపూర్ణ, అమీనా, వనజ, వరలక్ష్మి, శ్రీదేవి, మంజుల, శైలజ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### - ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
### - రూ.64.80లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, జనవరి 27, ప్రభాతవార్త:** గత ప్రభుత్వ అసమర్థతతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సమస్యలు అలాగే ఉన్నియని వాటిని పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్‌పల్లి, పోల్కంపల్లి, ముకునూర్, దండుమైలారం గ్రామల్లో రూ.64.80లక్షల అభివృద్ధి కార్యక్రమాలు శనివారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డ రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ..గత ప్రభు త్వం అసమర్ధతలో ప్రజలకు చేసింది ఏమిలేదని గ్రామల్లో, పట్టణాల్లో సమస్యలు అలాగే ఉన్నాయని విమర్శించారు. ఒక్కోటిగా గ్రామల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రజలకు హామీనిచ్చారు. మిగులు బడ్జుట్‌తో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని గత ప్రభుత్వంపై తీవ్రంగా మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను దశల వారిగా అమలు చేస్తా మన్నారు. కాగా పలు గ్రామాల్లో వివిధ సమస్యలపై ఎమ్మె ల్యేకు ప్రజలు వినతీ పత్రాలను సమర్పించారు. కొన్ని సమ స్యలు అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిం చారు. కాగా అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటు లో ఉండాలని చెప్పారు. అదేవిదంగా రామోజి ఫిలింసిటి భూములపై పలువురు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంలో అయన స్పందించారు. ప్రజలకు ప్రభుత్వం 60 గజాల చొప్పున 600 మందికి ప్లాట్లను కేటాయించి వాటకి సర్టిఫికేట్లు కూడ ఇచ్చినట్లు బాధితులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో ఆయన త్వరలో జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఎంపిపి కృపేష్, జెడ్పిటిసి మహిపాల్, సర్పం చ్‌లు ఎర్ర జగన్, చెరుకూరి అండాలుగిరి, శివరాల జ్యోతి, మల్లీశ్వరి జంగయ్య, ఎంపిటిసిలు చెరుకూరి మంగారవీందర్, పిఆర్ ఎఈ ఇంద్రసేనారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, తదితరులు

# జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అధికారుల పాలనకు

# కసరత్తులు షురూ..?





మజీద్‌పూర్ గ్రామపంచాయతీ భవనం దృశ్యం (ఫైల్)

### ఈ నెలాఖరు (31)తో ముగియనున్న
### సర్పంచుల ఐదేళ్ల పదవీకాలం
### గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల
### నియామకానికి అధికారుల సన్నాహాలు..?
### ప్రభుత్వ నిర్ణయం సూచనల ప్రకారం కార్యచరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, ప్రభాతవార్త**

జిల్లా వ్యాప్తంగ గ్రామాల్లో అధికారుల పాలనకు కసరత్తులు చేస్తున్నట్లు సంబంధిత అధికారుల తీరును బట్టి స్పష్టం అవుతుంది. అయితే మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 61 గ్రామపంచాయతీలు ఉన్నాయి. వీటికి గ్రామపంచాయతీలకు ఉన్న సర్పంచుల, ఉపసర్పంచుల, వార్డు సభ్యుల ఐదేళ్ల పదవీకాలం ఈ నెల 31వ తేదీతో ముగియనుంది. దీంతో సకాలంలో ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి ఉండటంతో ఇక గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మేడ్చల్ నియోజకవర్గంలో ఉన్న 61 గ్రామపంచాయతీల వారీగ మండలాల పంచాయతీ అధికారులు, డిఎల్‌పిఓ, జిల్లా పంచాయతీ అధికారి స్పెషల్ ఆఫీసర్ల నియామకాల కోసం ఆయా మండలాల అధికారుల పేర్లను సేకరించినట్లు వీటి ప్రతిపాదనలు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)కి చేరినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టటంతో పాటు త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ప్రస్తుతం గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితి ఉన్నందున ఇక గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించి అధికారుల పాలన నిర్వహించ టానికి జిల్లా అధికార యంత్రాంగం అంతా సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే గ్రామాల్లో ఇంతకీ గ్రామపంచా యతీలకు ఎన్నికలు జరుగుతాయా. .స్పెషల్ ఆఫీసర్లను నియమిస్తారా..లేక ఉన్న సర్పంచులకు పర్సన్ ఇన్‌చా ర్జిలుగా ఇస్తారా అనే అనుమానాలు వ్యక్తం కావటం ఇప్పటి వరకు చర్చనీయాంశంగ మారింది. అయితే ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అధికారుల పాలనకే మొగ్గు చూపుతున్నట్లు, దీంతో సంబంధిత అధికారులు కూడ గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల నియా మకాలకు వివిధ శాఖలకు సంబంధించి అధికారుల పేర్లను సేకరించి సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపటానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక గ్రామపంచా యతీలకు స్పెషల్ ఆఫీసర్లనే నియమిస్తారనేది అధికా రుల తీరును బట్టి స్పష్టం అవుతంది. ఈ నెల 31వ తేదీతో సర్పంచుల ఐదేళ్ల పదవీకాలం ముగుస్తున్నం దున, ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామపంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్లను నియమించి అధికారుల పాలన సాగించేందుకు అంతా సిద్ధం చేస్తున్నట్లు చెప్పవచ్చు. మండలాల నుంచి డిపిఓకు స్పెషల్ ఆఫీసర్ల నియా మకానికి జాబితా తయారు చేసి ప్రతిపాదనలు పంపటం జరిగినట్లు చెప్పవచ్చు. ఎంపిఓలు, డిఎల్‌పిఓ, డిపిఓ స్పెషల్ ఆఫీసర్ల నియామకం ఈ విషయంలో బిజీబిజీగా ఉంటున్నారు. గ్రామాల సర్పంచుల పద వీకాలం ఈ నెలాఖరుతో ముగుస్తుండటంతో ఈ విష యం గ్రామాల్లో చర్చనీయాంశంగ మారింది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఏ గ్రామపంచాయతీకి ఏ అధికారి నియమితులు అవుతారనేది కూడ ప్రస్తుతం ఉన్న సర్పంచుల్లోనూ చర్చ కొనసాగుతుంది. ఇప్పటికే తమ ఐదేళ్ల పదవీకాలం ముగిసిపోతుందన్న యోచన సర్పంచులలో కనిపిస్తుంది. ఈ విషయంపై కూడ ప్రభు త్వం నుంచి స్పష్టత రావాల్సి ఉందని కూడ ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా సంబంధిత జిల్లా అధికార యంత్రాంగం మాత్రం స్పెషల్ ఆఫీసర్ల నియామకంకు ఏర్పాట్లు మాత్రం సిద్ధం చేసినట్లు స్పష్టం అవుతుంది.

## రాచకొండ కమిషనరేట్ పరిధిలో 25 మంది ఇన్‌స్పెక్టర్లు బదిలీ.. మరో ఆరుగురు ఎసైలు

**నేరేడ్‌మెట్ జనవరి 27 ప్రభాతవార్త:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్స్‌పెక్టర్ల బదిలీలు శనివారం జరిగాయి. ఒకే సారి 25 మంది ఇన్స్‌పెక్టర్లు, ఆరుగు రు ఎస్సైలను బదిలీ చేస్తూ సీపీ సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. గతకొంత కాలంగా తరచు వార్తలో నిలుస్తున్న చైనత్య పురి పీఎస్ ఎస్‌హెచ్‌వోగా జీ.వెం కటేశ్వర్లును నియమించారు. బొమ్మలరామారాం ఎస్‌ఐగా ఉన్న జీ.శ్రీనివాస్ రెడ్డిని చైతన్య పురి పీఎస్‌కు బదిలీ చేశారు. అదేవిదంగా హయత్‌నగర్ ఎస్‌హెచ్‌ఓగా వెంకటేశ్వర్లును మహేశ్వర్ల పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. పిసీఆర్‌గా విధులు నిర్వ హిస్తున్న సందీప్ కుమార్‌ను నేరేడ్‌మెట్ ఎస్‌హెచ్‌వోగా, చౌటుప్పల్ రూరల్ అటాచ్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న ఎం.మహేష్‌ను కుషాయిగూడా ఎస్‌ఎచ్‌ఓగా బదిలీ చేశారు. ఎస్‌ఓటీ...1గా విధులు నిర్వహిస్తున్న ఎ.రాములు సీసీఎస్ యాదగిరి గుట్ట అటా చ్‌టూ రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదీలీ అయ్యారు. ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న పి.గౌరా రెడ్డి పహాడిషరీఫ్ పిఎస్ ఎస్‌హెచ్‌ఓగా బదీలీ అయ్యారు. హయత్‌నగర్ ఎస్ హెచ్‌వోగా ఉన్న హె. వెంకటేశ్వరు మహేశ్వరం ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు. సీటీసీ ఇన్స్‌పెక్టర్ ఎండి. మహబూబ్ జానీ కందుకూర్ ఇన్స్‌పెక్టగా బదిలీ అయ్యారు. కందుకూర్ ఇన్స్‌పెక్టర్ గా ఉన్న ఎస్.విష్ణువర్థన్ రెడ్డి ఎస్‌బీకి బదిలీ అయ్యారు. రామన్నపేట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ గా ఉన్న సిహెచ్. మోథిరామ్ సీసీఎస్ మల్కాజిగిరికి బదిలి అయ్యారు. సీసీఎస్ ఎల్‌బీనగర్ ఎస్‌హెచ్‌వోగా ఉన్న ఎన్.వెంకటేశ్వర్లు రామ న్నపేట్ ఇన్స్‌పెక్టర్‌గా బదీలీ అయ్యారు. విఆర్ ఇన్స్‌పెక్టర్ గా ఉన్న జి.వెంకటేశ్వర్లు చైతన్యపురి ఎస్‌హెచ్‌వోగా బదీలీ అయ్యారు. సిసీఎస్ ఎల్‌బీనగర్ ఇన్స్‌పెక్టర్ జి.గోవర్థన గిరి ఘట్‌కేసర్ ఎస్‌హెచ్‌వోగా బదీలీ అయ్యారు. అయన స్థానంలో ఎం.మహెందర్ రెడ్డి సైబర్ క్రైంకు బదీలీ అయ్యారు. ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ టి. వేణు గోపాల్ రావు యాదగిరి గుట్ట సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బదీలీ అయ్యారు. ఎస్. రాఘవేందర్ రెడ్డి అదిబట్ల ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు. ఎస్‌వోటీ ఇన్స్‌పెక్టర్ ఉన్న వి.అశోక్ రెడ్డి చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేసిన డి.దేవేందర్ షీటీం కు బదలీ అయ్యారు. సైబర్ క్రై ఇన్స్‌పెక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి భువనగిరి రూరల్ ఇన్స్‌పెక్టర్‌గా బదిలీ అయ్యారు. భువనగిరి టౌన్ పిఎస్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న ఎస్.సుధీర్ కృష్ణ ఎల్‌బీనగర్ ట్రాఫిక్...2 ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు.

ఇక్కడ పనిచేస్తున్న సిహెచ్. జితెందర్ రెడ్డి పిసిఆర్‌కు బదిలీ అయ్యారు. హయత్‌నగర్ డిఐగా ఉన్న ఆర్.నిరంజన్ ఎస్‌ఓటీ..1గా బదిలీ అయ్యారు. విఆర్ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న ఆర్ బాబయ్య నాయక్ మంచాల్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ అయ్యారు. ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్ బి.సురేష్ కుమార్ భోన్‌గిరి టౌన్‌కు బదిలీ అయ్యారు. ఆదిబట్ల ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న పి.రఘువీర్ రెడ్డి కుషాయిగూడా ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్...1 బీ బదిలీ అయ్యారు. అదేవిదంగా మేడిపల్లి డిఐగా ఉన్న బి.ఉపేందర్ రావు భువనగిరి ట్రాఫిక్ 2కు బదిలీ అయ్యారు. ఎస్‌బీ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్న పి.సైదులు ఎస్‌ఓటీ ...2గా బదిలీ అయ్యారు.

# సామాన్యుల సౌకర్యానికి ఆర్టీసీ పెద్దపీట

### కార్మికులు ఒత్తిడికి లోనైనా పూర్వవైభవం వస్తుంది



యాచారం బస్టాండ్ దృశ్యం

**యాచారం జనవరి27, ప్రభాతవార్త :** రోడ్డు రవాణా సంస్థ నిర్వీర్యమైపోతుందన్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్వ వైభవం తీసుకరావడం హర్షనీయమని రాష్ట్రంలోని సామాన్య ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో బస్సులు తగ్గించి ఆర్టీసీ ఎంతో నిర్వీర్యం అయిపోతుందని బస్సులను కుదిస్తూ సిబ్బందిని కొంతమందిని బయటికి పంపించి ఎంతో దిగులతో ఉన్న సిబ్బందిలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో బస్సు ఎక్కని వారు కూడా నేడు బస్సులలో తిరుగుతున్నారని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కారు దిగని వారు కూడా నేడు బస్సుపై ప్రయాణం చేస్తున్నారు. ఆర్టిసి కార్మికులు సాధారణ ప్రజలు బస్సులను నమ్ముకున్న వారు అధోగతి పాలవుతున్న తమ అభిప్రాయాన్ని సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో వృధా ఖర్చులు చేస్తున్న నిరుపేదల కోసం సామాన్యుల కోసం ముఖ్యంగా మహిళాల కోసం ఇలాంటి ఫ్రీ బస్సు సేవలు అందించడంతో ఎంతో కొంత ప్రభుత్వానికి భారమైన మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై సౌకర్యాలతో ఆనందిస్తున్నారు. ఆర్థిక భారం పడుతుందని మహిళందరికి హాఫ్ టికెట్ పెడితే బాగుంటుందని తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ ఎన్నో సంపన్నులకు సంక్షేమ పథకాలు అందించారు. నేడు సామాన్య మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం లాంటి వాటితో ఇబుబ్బందులు లేదని ప్రభుత్వంపై మహిళలకు సదాభిప్రాయం ఉందని హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొంటున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో బస్సులలో రద్దీ పెరిగి కలెక్షన్ కూడా పెరుగుతుందని వారితఓ పాటు పరుషులు కూడా బస్సుల్లో తిరుగుతూ ఆధాయం పెరిగిందని కొంతమంది వ్యక్తం చేస్తున్నారు. బస్సుల రద్దీ పెరగడం తో యాచారం మండలంలో రోడ్డుపై ఉండే బస్సు స్టాండ్‌ను ఎంతో కాలం నుండి నిరుపయోగంగా ఉన్న బస్టాండ్ వాడుకలోకి రావడం ఎంతో అభివృద్ధికి సాంకేతికంగా నిలుస్తుందని యాచారం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. యాచారం బస్టాండ్‌లో ప్రాథమిక అవసరాలు ఏర్పాటు చేస్తే మరింత బాగుంటుందని ప్రయాణికులు కోరుతున్నారు. ఎన్నో ఏళ్లుగా నిరుపేయోగంగా ఉన్న బస్టాండు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడతోనే బస్టాండ్ వాడుకలోకి వచ్చిందని ప్రయాణికుల సంఖ్య పెరిగిందని ప్రభుత్వం బస్సుల సంఖ్య పెంచబోతున్నడంతో టిఎస్ ఆర్టిసి మరింత బలోపేతం కానుందని విశ్లేషకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఆర్టిసి కండక్టర్లకు డ్రైవర్లకు తాత్కాలికంగా ఇబ్బందులు నెలకొన్న రవాణా సౌకర్యం మెరుగుపడుతున్నడంతో తమ జీతభత్యాలు పెరిగి మరింత అభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయని తమ సదాభిప్రాయాలను వారు వెల్లడిస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కన్నా అందులో సగం చెల్లిసేనత బాగుంటుందని సలహాలు సూచనలు స్వతహాగా మహిళలే పేర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టిసి యాజమాన్యం పునరాలోచించి మహిళలకు సగం టికెట్‌ను చేస్తే బాగుంటుందని పేరొంటున్నారు.



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

## తాండూరు అభివృద్ధికి రూ.100కోట్లు

### మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
### త్వరలో పనులు ప్రారంభిస్తాం : ఎమ్మెలే

**తాండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి దండిగా నిధులు మంజురు అయ్యాయి. రూ.100కోట్లు నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంజూరు చేశారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి సీఎంను కలిసి ధన్యవాదములు తెలిపారు. అనంతరం పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి సీతక్కను కూడా కలిశారు. ఎన్ఆర్ఈజీఎస్, స్పెషల్ డెవల్‌మెంట్ ఫండ్ (ఎన్‌డిఎఫ్), నియోజకవర్గ గ్రామీణ రోడ్ల అభివృద్ధి(సీఆర్ఆర్) కింద రూ.100కోట్లతో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి వెల్లడించారు. నియోజకవర్గంలో పాత పనులు రద్దు అయినందున గ్రామాల అభివృద్ధికి నిధులు తెచ్చామన్నారు. ఈ నిధులతో పంచాయత్‌రాజ్ రోడ్లు, స్కూల్ భవనాల నిర్మాణం, టాయిలెట్లు, మురుగు నీటి కాల్వల నిర్మాణం చేపడతామని తెలిపారు. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వం అన్నారు. కేవలం జీఓలకే పరిమితం కాకుండా సకాలంలో పనులను నాణ్యతాయుతంగా చేపట్టేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు కోరిన విధంగా దశల వారిగా తాండూరు అభివృద్ధి చేస్తామని వివరించారు. రాబోవు రోజులలో సీఎం రేవంత్‌రెడ్డి సహాకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి తాండూరు ప్రాంతాన్ని జిల్లాలోనే ఆదర్శంవంతంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.

## పల్లె ప్రగతి అభివృద్ధి తరతరాలకు గుర్తుటుంది

### మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**మహేశ్వరం, జనవరి 27 ప్రభాతవార్త :** గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సత్ఫలితాలు సాధించామని, అందుకు ఎం పీటీసీలు, సర్పంచులు, పాలకవర్గాల, అధికారుల కృషి ఎంతో అభినందనీయమని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కొనియాడారు. శనివారం మహేశ్వరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్య మంత్రిగా కేసిఆర్ గ్రామాల అభివృద్ధికి చేపట్టిన పల్లె ప్రగతి ద్వారా సకల సౌకర్యాలు కల్పించబడ్డాయని, స్వచ్ఛ గ్రామాలుగా మారాయన్నారు. నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు, ట్రాలీలు, ట్యాంకర్‌లు, క్లస్టర్‌కు ఒక రైతు వేదిక, రైతు కల్లాలు, మీ హయాంలో ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. చరిత్ర పుటల్లో నిలిచిపోతారని కొనియాడారు. చేపట్టిన పనులు సంబంధించిన బిల్లులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ప్రస్తుత సర్పంచ్‌లనే పర్సన్ ఇంచార్జీలుగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, సొసైటీ ఛైర్మన్ పాండు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన వేరుశనగ రైతులు

### గిట్టుబాటుధర కల్పించాలని ఆందోళన



రైతులతో మాట్లాడుతున్న దృశ్యం

**పరిగి, జనవరి27, ప్రభాతవార్త :** కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని వేరుశనగ రైతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం పరిగిలో ప్రధాన రహదారిపై ఆందోళన చేపట్టారు. ధర 6600 మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారస్తులు రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. వ్యాపారస్తులకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని దీంతో వ్యాపారులు రెచ్చిపోయి తక్కువ ధరకు వేరుశనగ కొటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజాపూర్ హైదరాబాద్ జాతీయ రహదారిపై బైఠాయించి పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులను అడ్డకున్న పోలీసులపై వాగ్వాదానికి దిగారు. పోలీసులు నశించాలని పోలీసులు వెంటనే తప్పుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి అదుపుతప్పినట్లు గ్రహించిన పోలీసులు డిఎస్పీ కరణసాగర్‌రెడ్డి అక్కడికి చేరుకుని రైతులను సముదాయించి మార్కెట్ కార్యాలయం వద్ద రైతులతో మాట్లాడారు.

### 29 బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**పరిగి, జనవరి27, ప్రభాతవార్త :** ఈ నెల 29న పరిగి పట్టణంలో ఎస్‌గార్డెన్‌లో పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిగి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.



భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పద్మవిభూషణ అవార్డు రావడంతో అభినందనలు తెలుపుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ నాయకులు

## వెంకయ్య నాయుడుకు అభినందనలు

యూసుఫ్‌గూడ, జనవరి 27, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డులను ప్రకటించింది. భారత మాజీ ఉపరాష్ట్రపతి యం.వెంకయ్య నాయుడుకు పద్మవిభూషణ్ అవార్డు రావడంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, బానుతేజా, చక్రి, ఆజాద్ సయ్యద్‌లు వెంకయ్యనాయుడును కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రికి అభినందనలు



మంత్రి కొండ సురేఖను అభినందిస్తున్న కాంగ్రెస్ నేత మోహన్

కంటోన్మెంట్,జనవరి 27 ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొండ సురేఖను సికింద్రాబాద్ లాలాగూడ ప్రాంతానికి చెందిన టీపీసీసీ ఓబిసి ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్, కాంగ్రెస్ నాయకులు మహేందర్, సుందర్‌రాజన్, రజాక్,రాములు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కొంతం దీపిక



ఈస్ట్ మారేడ్‌పల్లిలో రోడ్డు మరమ్మత్తులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

అడ్డగుట్ట, జనవరి 27 ప్రభాతవార్త: మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. శనివారం ఈస్ట్ మారేడ్‌పల్లిలోని రోడ్డు నెం-9లో కొనసాగుతున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీర్లు సుదర్శన్, అంజనేయులు, రవిందర్, శ్రవంతి, శంకర్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

### తప్పిపోయిన పెంపుడు కుక్కను యజమానికి అప్పగించిన పోలీసులు

తార్నాక, జనవరి 27 ప్రభాతవార్త: ఇంటి నుంచి తప్పిపోయిన ఓ పెంపుడు కుక్కను ఆచూకి తెలుసుకొని యజమానికి అప్పగించిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. సితాఫల్ మండి ప్రాంతంలో నివాసముండే జగత్ ఇంటి నుంచి వారి పెంపుడు కుక్క(మాక్స్) ఉదయం 9 గంటలకు తప్పిపోయింది. దీంతో కుక్క యజమాని జగత్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీపుటేజీ సహాయంతో తప్పిపోయిన కుక్కను పార్శిగుట్టలో క్రైం సిబ్బంది రాత్రి 9 గంటలకు పట్టుకున్నారు. పట్టుకున్న కుక్క మాక్స్‌ను యజమానికి అప్పగించడంతో ఆయన సంతోషం వ్యక్తం చేసి పోలీసులకు కృతజ్ఞతలు చెప్పారు.

## హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 27, ప్రభాతవార్త : కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీలోని శ్రీ నాగార్జున స్టార్ కిడ్స్ విశ్వ విద్యాలయంలో స్కూల్ కరస్పాండెంట్ కమలాకర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులచే సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా పిల్లలకు సబ్జెక్టు మీద అవగాహన పెంచుకునే అవకాశం ఉందని పిల్లలకు స్కూల్ టీచర్స్, పేరెంట్స్ వారికి ఇంట్రెస్ట్ ఉన్న రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా వారు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని తెలియజేశారు.

## దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలి

### ఏఐసీసీ తెలంగాణ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ సుజాతపాల్



సుజాత పాల్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 27, ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికాంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐసీసీ తెలంగాణ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ సుజాత పాల్ సూచించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల 2024 కోసం గాంధీ భవన్‌లో కార్యవర్గ సన్నాహక సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసిసి తెలంగాణ కమ్యూనికేషన్ కో ఆర్డినేటర్ సూజాత పాల్‌ని పిసిసి వైస్ ప్రెసిడెంట్ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, అధికార ప్రతినిధులు డా.సత్యంశ్రీరంగం, కాల్వ సుజాత, భవానీరెడ్డి, సంధ్యారెడ్డిలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుజాత పాల్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తీసుకోవలసిన చర్యలు, పార్టీ శ్రేణులకు చేయవలసిన దిశా నిర్ధేశాల గురించి వివరించారు.

## శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



క్రీడాకారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 27, ప్రభాతవార్త : క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్లో రాజీవ్‌గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రాజీవ్‌గాంధీ నగర్‌లో క్రికెట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కులాలకు మతాలకు అతీతంగా అందరూ కలికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ నగర్ అధ్యక్షులు అజీజ్, ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, యూత్ అసోసియేషన్‌న్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

యూసుఫ్‌గూడ, జనవరి 27, ప్రభాతవార్త : విద్యుత్ ఫీడర్ల మరమ్మతు, చెట్టుకొమ్మల తొలగింపులో భాగంగా ఈనెల 28 ఆదివారరం విద్యుత్ అంతరాయం ఉంటుందని అల్లాపూర్ విద్యుత్‌శాఖ ఏఈ పేర్కొన్నారు. 33/11 కేవీ అయ్యప్పసొసైటీ సబ్‌స్టేషన్, 11 కేవీ అయ్యప్ప ఫీడర్, 33/11 కేవీ అయ్యప్పసొసైటీ ఎస్ఎస్ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అదేవిధంగా తాండా స్కూల్, ఏపీ మోడల్ స్కూల్, షేక్‌కాలనీ, రజకకాలనీ, 11కేవీ హుండాయ్, ఓహెచ్‌ఫీడర్, 33/11 కేవీ అయ్యప్పసొసైటీ ఎస్ఎస్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, జైన్స్ శంకర్ కన్‌స్ట్రక్షన్స్, తపశ్వీమోటర్స్, రెయిన్‌బో హాస్పిటల్, జైహింద్‌కాలనీ, యూసీవీ మోటర్స్, 11కేవీ మైహోం ఫీడర్, 33/11కేవీ అయ్యప్పసొసైటీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాండా కమాన్, 169 నియర్ సీజీఆర్ స్కూల్, అపోజిట్ చాపలపులుసు రెస్టారెంట్, నియర్ పిల్లర్ 815 విద్యుత్ అంతరాయం ఉటుందని పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మశ్చేందర్‌కు నివాళ్లు



భౌతిక కాయం వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, జనవరి 27 ప్రభాతవార్త: కంటోన్మెంట్ మాజీ ఎమ్మెల్యే మశ్చేందర్ రావు అంత్యక్రియలు శనివారం పూర్తయ్యాయి. అల్వాల్ స్వర్గ ధామ్‌లో జరిగిన అంత్యక్రియలకు రాజకీయ ప్రముఖులు వివిధ సంఘాలకు చెందిన నేతలు హాజరై మాజీ ఎమ్మెల్యేకు నివాళులర్పించారు. మశ్చేందర్ రావు కర్మ కాండలను ఆయన మనువడు నిర్వహించారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కేశవ్‌రావు, మల్కాజిగిరి మేడ్చెల్ జిల్లా టిజెఎస్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి దయాకర్ ఇతర ప్రముఖులు అంత్యక్రియలులో పాలు పంచుకున్నారు. తొంబై తొమ్మిది ఏళ్ళ వయసు ఉన్న ఆయన బాత్‌రూములులో జారి పడిన నాటి నుంచి నిమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం కున్ను మూశారు. ఆయనకు కొడుకు ఇద్దరు ఆడ బిడ్డలు సంతానం కాగా కొడుకు మరణించడం జరిగింది. 1978 నుంచి 1983 వరకు జనతాపార్టీ తరుపున కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పని చేశారు. రాజకీయ ప్రముఖుడిగానే కాకుండా అనే సేవా కార్యక్రమాలను ఆయన నిర్వహించే వారు. బహుముఖ ప్రజ్ఞాశాలిని కోల్పోడం జరిగిందని ప్రముఖులు పేర్కొన్నారు.

### ఎమ్మెల్సీగా ఎన్నికైన అమీర్ అలీఖాన్‌కు సన్మానం



అప్జల్‌గంజ్, జనవరి 27 ప్రభాతవార్త: తెలంగాణ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులైన సియాసత్ ఉర్దు ఎడిటర్ అమీర్‌అలీ ఖాన్ తెలంగాణ నాన్‌గజిటెడ్ హైదరాబాద్ జిల్లా అద్యక్షులు డాక్టర్.ఎస్.ఎం. ముజీబ్ హుస్సేనీ మర్యాద పూర్వకంగా కలిశారు. రానున్న రోజుల్లో మైనార్టీ అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గవర్నర్ కోటాలో ప్రొఫెసర్‌కోదండరామ్,అమీర్‌అలీఖాన్‌లను నియమించేందుకుగాను సహకరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి కృతజ్ఞుతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మొహమ్మద్ నసీరుద్దీన్,వికాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణగా సాగిన ఎన్‌సిసి పరేడ్

చిక్కడపల్లి, జనవరి 27 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలో శనివారం ఎన్‌సిసి పరేడ్ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పారిశ్రామికవేత్త, విద్యావేత్త, విశాఖ ఇండస్ట్రీస్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గడ్డం వంశీకృష్ణ హాజరై పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థ కార్యదర్శి పి.వి.రమణకుమార్, గడ్డం రోషిణి తదితరులు పాల్గొని వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.

## మారేడ్‌పల్లి మున్సిపల్ షెనాయ్ గ్రౌండ్‌లో ఘనంగా స్పోర్ట్స్‌డే వేడుకలు

అడ్డగుట్ట,జనవరి 27 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగాలలో ప్రతిభకనబర్చేందుకు టీచర్లతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పోస్టర్ బిల్లాబాంగ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ బి.మహేశ్వర్ రెడ్డి, డైరెక్టర్ సునీత రాణిలు తెలిపారు. శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని షెనాయ్ మున్సిపల్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండు రోజుల పాటు స్పోర్ట్స్‌డేను నిర్వహించారు. పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, జంపింగ్, లాంగ్ జంప్ వంటి వివిధ రకాల క్రీడా పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అపర్ణ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

జీడిమెట్ల.. నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతం ప్రభావిత ప్రాంతాలలో అలాగే మధ్యాహ్నాం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆటో స్టాండ్ బస్టాప్, సోమవారం మార్కెట్, వసంత టూల్స్ యూనిట్2, చిన్న శివాలయం ప్రాంతం, పోచమ్మ దేవాలయం ప్రాంతం, పెద్దమ్మ దేవాలయం రోడ్, పైప్‌లైన్ రోడ్, రమావతి స్కూల్ రోడ్, సుభాష్ నగర్ పారిశ్రామిక ప్రాంతం, భాగ్యలక్ష్మి కాలనీ, వెంకటాద్రి నగర్, గంపల బస్తీలలో విద్యుత్ నిలివేస్తున్నట్లు విద్యుత్ అధికారి ఏఈ పి.ప్రసూన ఒక ప్రకటనలో తెలిపారు.

నిజాంపేట్.. పారిశ్రామిక బొల్లారం ఏరియాలో విద్యుత్ తీగలకు అడ్డుగా వస్తున్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా నేడు మధ్యాహ్నాం 2.30 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు మమతా హాస్పిటల్, బొల్లారం ఐఎన్‌డిఎల్ ఏరియాలలో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలివేస్తున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని విద్యుత్ అధికారి ఏఈ కోరారు.

## అతివేగం అత్యంత ప్రమాదకరం

### ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ జి.శంకర్‌రాజు

ముషీరాబాద్, జనవరి 27, ప్రభాతవార్త: అతి వేగంతో వాహనాలు నడపటం అత్యంత ప్రమాదకరమని, ఒక్కోసారి అదే అంతిమ ప్రయాణంకు దారితీస్తుందని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, బేగంపేట్ ఏసీపీ జి.శంకర్‌రాజు హెచ్చరించారు. శనివారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవం పురస్కరించుకుని దోమలగూడలోని ఏవీ కళాశాలలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, బేగంపేట్, నెహ్రూయువకేంద్ర సంగతన్, తెలంగాణ యువజన వ్యవహారాలు, క్రీడలు మత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏవీ కళాశాల ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్స్, భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ స్కూల్ సహకారంతో రహదారుల భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ యువత అతివేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేగం థ్రిల్ ఇస్తుంది కానీ, అది జీవితాన్ని చంపుతుందని, అనేక కుటుంబాలలో ఈ అతివేగమే విషాదాన్ని నిపిందని గుర్తు చేశారు. రహదారులపై క్రమశిక్షణతో వ్యవహరించాలని, అదే మీకు, ఇతర వాహనదారులకు, పాదచారులకు కూడా రక్షణ ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పి.పద్మ, భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ప్రిన్స్‌పాల్ వరలక్ష్మి, ఎన్‌వైకేఎస్ జిల్లా యువజన అధికారి ఖుష్బూ గుప్తా, ఇన్‌స్పెక్టర్లు వి.రాంచందర్, చిక్కడపల్లి ట్రాఫిక్ సీఐ వీరేశం, హెచ్‌జీ అధికారి కృష్ణ, దోమలగూడ పీఎస్ సిబ్బంది, హీరో మోటో శ్రవణ్‌కుమార్ మరియు దాదాపు ఐదు వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి



శ్రీకాంత్‌సింగ్ (ఫైల్ ఫోటో)

మలక్‌పేట, జనవరి 27 ప్రభాతవార్త: వేగంగా వచ్చిన ఓ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బైక్‌పై వెళుతున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కాచిగూడ ప్రాంతానికి చెందిన శ్రీకాంత్‌సింగ్ స్థానికంగా రౌడీషీటర్, ఇతనిపై సుల్తాన్‌బజార్, లేక్ పోలీస్‌స్టేషన్, చైతన్యపురి పీఎస్‌లలో కేసులు ఉన్నాయి. శ్రీకాంత్‌సింగ్ తన ఒళ్ళంతా పచ్చ బొట్లు వేయించుకున్నాడు. ఇతనికి సోషల్ మీడియాలో, ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి ఫాలో వర్స్‌ను పెంచుకున్నాడు. కాగా శుక్రవారం రాత్రి చాదర్‌ఘాట్ వద్ద ద్విచక్రవాహనంపై వెళుతున్న శ్రీకాంత్‌సింగ్‌ను వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో శ్రీకాంత్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ముందుంటుంది: మంత్రి పొంగులేటి



రెవెన్యూ, హౌసింగ్, ఇన్ఫర్మేషన్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌కు జ్ఞాపికను అందజేస్తున్న కంజ్యూమర్ రైట్స్ ఫోరం జాతీయ సెక్రటరీ డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి

యూసుఫ్‌గూడ, జనవరి 27, ప్రభాతవార్త : ప్రజా హామీలను నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని రెవెన్యూ, హౌసింగ్‌శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు అన్నారు. వెంగళ్‌రావునగర్‌కు చెందిన కంజ్యూమర్ రైట్స్ ఫోరమ్ జాతీయ సెక్రెటరీ డాక్టర్ పీవీ రవిశేఖర్‌రెడ్డి శనివారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ శాలువతో సత్కరించారు. స్వామివారి ప్రసాదములు జ్ఞాపికలను అందజేశారు.

## ఆప్తులకు ఆపన్నహస్తంతో దైవానుగ్రహం



జాతీయ సేవారత్న, నంది అవార్డు గ్రహీతలతో దైవజ్ఞశర్మ, రామసత్యనారాయణ, విజయ్‌కుమార్, సరోజనమ్మ

నాంపల్లి, జనవరి 27 ప్రభాతవార్త : ఎన్నో కష్టనష్టాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న ఆప్తులకు ఆపన్నహస్తం అందించి సహాయసహకారాలు అందిస్తే ఆ భగవంతుడి కరుణ, అనుగ్రహం ఆయా దాతలకు ప్రాప్తిస్తుందని, ప్రార్థించే పెదవులకన్నా సహాయం అందించే చేతులుమిన్న అని సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ అన్నారు. అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ నాల్గవ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని సమాజంలో అనేకమంది పేదలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, అలాంటి వారికి తమవంతు సామాజిక బాధ్యతగా సహాయసహకారాలు అందిస్తున్న పలువురు దాతలను దైవజ్ఞశర్మ సినీనిర్మాత రామసత్యనారాయణ, హీరో విజయ్‌కుమార్, కపిల్‌దేవ్, జి.దయానంత్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. ఎస్.సరోజనమ్మ తదితరులతో కలిసి ఘనంగా సత్కరించి నంది, జాతీయ సేవారత్న అవార్డులు అందజేసి ఎంతగానో అభినందిస్తూ ముమ్ముందు అభాగ్యులకు, ఆర్తులకు మరింత సహాయం అందించాలని కోరారు.

## కన్నులపండువగా హారేకృష్ణ సాంస్కృతికోత్సవాలు

### ఏదేశమేగినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరువరాదు

#### తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని

రవీంద్రభారతి, జనవరి 27 ప్రభాతవార్త : చదువు, విద్యాసముపార్జన, ఉద్యోగ వ్యాపారాల దృష్ట్యా ప్రపంచంలోని ఏదేశాలకు వెళ్లినా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను మరువరాదని, కాపాడుకోవాలని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.జి.ప్రియదర్శిని విద్యార్థులకు సూచించారు. పిల్లలు చిన్ననాటి నుండి తమ ప్రథమ గురువు దైవాలైన తల్లిదండ్రులను, జీవితాన్ని కొనసాగించే విద్యాబుద్ధులు నేర్పించే గురువులను పూజిస్తూ గౌరవించి వారి అడుగుజాడల్లో పయనించాలని, స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. చిన్నతనంలో మెదడులో నాటుకున్న నీతి నియమాలు, మంచే వారిని జీవితాంతం సన్మార్గంలో నడిపిస్తాయని జస్టిస్ స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు భారత రాజ్యాంగం, చట్టాల గురించి సులువైనరీతిలో తెలియజేస్తూ ప్రతీఒక్కరికీ వీటిపట్ల సంపూర్ణ అవగాహన అవసరమని స్పష్టం చేశారు. హారేకృష్ణ ఇంటర్నేషనల్, హరేకృష్ణ గోల్డెన్ టెంపుల్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శనివారం ఉదయం హారేకృష్ణ హైదరాబాద్ వార్షిక సాంస్కృతికోత్సవం హెరిటేజ్ ఫెస్ట్ కన్నులపండువగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థుల శాస్త్రీయ సంప్రదాయ జానద నృత్యాలు, నాటకం, శాస్త్రీయ సంగీతం, భగవద్గీత శ్లోకపఠనం, వేదిక్‌క్విజ్, చిత్రలేఖనం, వక్తృత్వం, రంగోలి తదితర కళాప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకొని ఉర్రూతలూగించారు.

## వెంకయ్యనాయుడుకు సత్కారం



వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందజేస్తున్న ఆకృతి సుధాకర్

సైఫాబాద్, జనవరి 27 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్‌ను మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రముఖ ఆకృతి సంస్థ ఘనంగా సత్కరించింది. ఈ మేరకు వెంకయ్యానాయుడు నివాసంలో ఆ సంస్థ అధ్యక్షుడు ఆకృతి సుధాకర్, జూబ్లీహిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, ఆకృతి సహ కార్యదర్శి మహేందర్ తదితరులు ఆయన్ని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వెంకయ్య నాయుడుకు పద్మవిభూషణ్ రావడం తెలుగు ప్రజలందరికి లభించిన గొప్ప గౌరవమని తెలుగు ప్రజలంతా పులికించిపోయారన్నారు. ఆయనకు కళలు, కళాకారుల పట్ల ఉన్న గౌరవాన్ని గుర్తు చేశారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయండి

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



పార్టీలో చేరినవారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి రమేష్

కెవిహెచ్‌బి కాలనీ, జనవరి 27, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం మూసా పేట్‌కు చెందిన చున్ను పాషా సొంత గూటికి మళ్ళీ చేరారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్‌ను మియాపూర్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మరింత అభివృద్ధి చెందే విధంగా చూడాలని కాలనీ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని బండి రమేష్ హామి ఇచ్చారు. పార్టీని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలని తెలిపారు. మూసాపేట్‌కి చెందిన చున్ను పాషా, వహీద్, లక్ష్మీ కాంగ్రెష్ పార్టీలో చేరారు. కాంగ్రెష్ పార్టీ కండువా కప్పి బండి రమేష్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పోరేటర్ గోపిశెట్టి రఘు, తూము వేణు, సతీష్‌గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్, తూము సంతోష్, స్వరూప, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



ఆటోడ్రైవర్లకు, పారిశుద్ధ్య సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న మల్క కొమురయ్య

కంటోన్మెంట్,జనవరి 27 ప్రభాతవార్త: పేద ప్రజలకు,పారిశుద్ధ్య సిబ్బందికి, ఆటో డ్రైవర్లకు సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని బిజెపి రాష్ట్ర నాయకులు, పల్లవి పౌండేషన్,ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యా సంస్థల చైర్మన్ మల్క కొమురయ్య తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఆటోడ్రైవర్లకు, పారిశుద్ధ్య సిబ్బందికి ఉచితంగా బియ్యం,పప్పులు, మంచినూనె వంటి నిత్యవసర సరుకులను వందలాది మందికి ఉచితంగా పంపిణీ చేశారు.

## చిత్రకళ ఒక మౌనభాష

### ఎమ్మెల్సీ సురభివాణిదేవి




కొండపల్లి శేషగిరిరావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సురభివాణిదేవి

మెహిదీపట్నం, జనవరి 27, ప్రభాతవార్త : చిత్రకళ ఒక మౌనభాష అని, చిత్రకారుడు తన భావాలను చిత్రరూపంలో వ్యక్తం చేస్తాడని ఎమ్మెల్సీ సురభివాణిదేవి అన్నారు. భారత సాంప్రదాయ చిత్రలేఖనంలో అద్భుతాలు సాధించిన గొప్ప వ్యక్తి కొండపల్లి శేషగిరిరావు అని కొనియాడారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని జెఎన్ఎఫ్ఏయూ ఆడిటోరియంలో డాక్టర్ కొండపల్లి శేషగిరిరావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఆయన జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సురభివాణిదేవి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిత్రాలలో శకుంతల, దమయంతి, రామాయణం వంటి పురాణాల వివిధ సన్నివేశాలు పలువురి ప్రశంసలు అందుకోవడంతో పాటు డాక్టరేట్, హంస అవార్డులను అప్పటి ప్రభుత్వాలు అందించాయని వాణిదేవి తెలిపారు. కొండపల్లి శేషగిరిరావు చిత్రలేఖనాప్రస్థానం అప్రతిహతంగా సాగిందన్నారు. అతని చిత్రాలు నేటికి దేశ పార్లమెంట్, రాష్ట్ర అసెంబ్లీ, సాలార్ జంగ్ మ్యూజియంలో నేటికి ఉన్నాయన్నారు.కోటిరత్నాల వీణ తెలంగాణలోని వేయిస్తంబాల గుడి ఆరుదైన చారిత్రక కళాసంపదను చాటుకొని ఉన్నటువంటి శిల్పసౌందర్యం, శిల్పక్షేత్రాల, శిల్పకళా సొగసులను సుదీర్ఘ, సునిశిత అధ్యయనంతో తన సొంతం చేసుకోవడంతో పాటు వాటి నుంచి స్ఫూర్తిపొంది కొన్ని వందల చిత్రాలలో ఆశిల్పకళకు దర్పణం పట్టారన్నారు. అనంతరం కొండపల్లి శేషగిరిరావు స్టూడెంట్ ఎక్స్‌లెన్స్-2024 అవార్డులలో భాగంగా చిత్రలేఖనంతో పాటు రంగోళి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మెమోంటో, ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో జేఎన్ఏఎఫ్ఏయు వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కవిత దరియానిరావు, జేఎన్ఏఎఫ్ఏయు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొడాలి సురేందర్ కుమార్, మాజీ ఐఏఎస్ బి.వి.పాపారావు, ఎమినెంట్ ఆర్టిస్ట్ డాక్టర్ లక్ష్మణ్ ఏలె, గంగాదర్‌రావు, గడప ఆనంద్, నిర్మల, ఏనుగు నర్సింహారెడ్డి, కిషన్ రావు, నారప్ప, కుటుంబ సభ్యులు వేణుగోపాల్‌రావు, నిహారిణి విద్యార్థులు పాల్గొన్నారు.

## జొన్న వరినాట్లను పరిశీలించిన అధికారి

**బొంరాస్‌పేట్, జనవరి27, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ దుద్యాల్ మండలం నాజ్‌ఖాన్‌పల్లి గ్రామంలో పర్యటించి జొన్న, వరినాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి వరిలో ప్రధాన పొలానికి 20కిలోల యూరియా, 50కిలోల డిఏపి, 15కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేయడంతోపాటు యాసంగి జింక్‌దాతులోపం ఎక్కువగా ఉంటుంది. జింక్‌దాతులోపం కోసం ప్రధాన పొలంలో ఎకరానికి 20కిలోల జింకు సల్ఫేట్ బాస్వరం ఎరు వులతో కలపకుండా దుక్కిలో వేసుకోవాలని రైతులకు అయన సూచించారు. ఏఈఓ హేమ, గ్రామసర్పంచ్ శకనప్ప, రైతులు ఆశోక్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రాజ్, కాశప్ప, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకదారుల సంఘం అధ్యక్షునిగా నరేష్



సంఘం అధ్యక్షుడు ఆమ్రాది నరేష్‌తోపాటు సభ్యులను అభినందిస్తున్న సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు

**బంట్వారం, జనవరి 27 (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని మాల సోమారం గ్రామ గొర్రెల పెంపకదారుల సంఘం అధ్యక్షునిగా ఆమ్రాది నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి మోహిత్ మహమ్మద్ అలీ శనివారం ప్రకటించారు. అయితే ఈ సంఘం ఎన్నికల నిర్వహించవలసి ఉండగా నామినేషన ్లు ఒకటే సెట్ వేయడంతో పోటీదారులు లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన ్నుకోవడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సంఘం ఉపాధ్యక్షునిగా పీజీ పాండయ్య, కార్యదర్శి ఆలంపల్లి అశోక్, సభ్యులుగా పెద్దగొల్ల సత్తెమ్మ, పెద్ద గొల్ల పుష్పమ్మ, పెద్దగొల్ల రాచయ్య తండ్రి కిష్టయ్య, పెద్దగొల్ల మహేష్ పెద్దగొల్ల నరసింహులు పెద్దగొల్ల రాచయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గొర్రెల పెంపకదారుల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి హరీశ్వర్‌రెడ్డిలు వారిని అభినందించారు. సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని అద్యక్షుడు నరేష్ పేర్కొన్నారు.

## భాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న నారాయన్‌రెడ్డి

**పెద్దేముల్, జనవరి 27, ప్రభాతవార్త:** బాధిత కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటామని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు ఎస్.నారాయన్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన ఫకీర్ ఖాజమియ్య మృతిచెండటంతో ఆయన కుమారుడు మోనుకు రూ.5 వేలు ఆర్థిక సహాయం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అదుకోవడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. భాధిత కుటుంబాలకు ఎస్.నారాయన్‌రెడ్డి అండగా నిలవడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైపూస్, గ్రామపెద్దలు ఆహ్మద్ తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### మేడ్చల్ జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి



క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు టోర్నీకప్‌ను అందజేసిన జడ్పిటిసి శైలజ, సర్పంచ్ విజయనందరెడ్డి

**మేడ్చల్, జనవరి 27. ప్రభాతవార్త :** యువత క్రీడల్లో రాణిస్తే గుర్తింపు సాదించడంతో పాటు ఉల్లాసం, దృఢత్వంతో ఉంటారని మేడ్చల్ జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డి, సర్పంచ్‌ల ఫోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో సర్పంచ్ విజయనందరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో రైజింగ్ బుల్స్ టీం విజేతగా గెలుపొందగా రన్నర్‌గా ఈగల్స్ టీం సభ్యులు నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత తనకిష్టమైన ఆటలను ఎంచుకుని అందులో ప్రావీణ్యత సాధించాలన్నారు. నేడు చదువుతో పాటు క్రీడలు కూడ అవసరమని, క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని తెలిపారు. ఆటలతో స్ఫూర్తి, క్రీడాకారుడికి గుర్తింపు వస్తుందని ప్రతి యువకుడు సమయం దొరికినప్పుడు క్రీడల్లో పాలొనాలని సూచించారు. క్రీడాకారుల అభ్యున్నతికి తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ప్రకాష్, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు నాగార్జు నరెడ్డి, ఉమారాణి, సరిత, రాధ, పద్మ, రాములు, మల్లమ్మ, యా దయ్య గౌడ్, నాయకులు ప్రకాష్‌రెడ్డి, భూపాల్, దేవేందర్‌రెడ్డి, పోచమ్మ, నర్సింహ, చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**మేడ్చల్, జనవరి 27. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాజబొల్లారం తండాలో మెడిసిటి ఆస్పత్రి ఆధ్వర్యంలో సర్పంచ్ మాంగ్యా నాయక్ సహకారంతో శనివారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో సాధారణ జబ్బులతో పాటు చెవి, ముక్కు, గొంతు, కంటి పరీక్షలు, చర్మ సమస్యలు, ఊపిరితిత్తులు తదితర వాటిని పరీక్షలు జరిపారు. 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. అందులో 32 మందిని ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు నిర్వహకులు తెలిపారు. వార్డు సభ్యులు, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



మందులను పంపిణీ చేస్తున్న సర్పంచ్ మాంగ్యా నాయక్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

## సర్పంచ్‌ల పదవీకాలం మరో ఏడాది పెంచాలి

### ప్రభుత్వానికి విన్నవించిన పెద్దతుప్రా సర్పంచ్ చిటికెల వెంకటయ్య

**శంషాబాద్ జనవరి27, ప్రభాతవార్త :** సర్పంచ్‌ల పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగించాలని గ్రామపంచాయతీలకు బకాయి ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని శంషాబాద్ మండలం పెద్దతుప్రా సర్పంచ్ చిటికెల్ వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత ఐదు సంవత్సరాలలో వివిధ కారణాల వలన సర్పంచ్‌లు పూర్తి కాలం పని చేయలేకపోయారని అన్నారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లు ఎన్నికైన తర్వాత ఆరు నెలల వరకు చెక్ పవన్ ఇవ్వలేదని తెలిపారు. ఆ తర్వాత రెండు సంవత్సరాల పాటు కరోనా సంక్షోభంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు గత ఆరు నెలలుగా ఎన్నికల నిబంధనల కారణంగా గ్రామాలలో ఎలాంటి పనులు చేపట్టలేకపోయామని ఆయన తెలిపారు. శాసన సభ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సర్పంచ్‌ల పదవీ కాలాన్ని మరో ఏడాది పాటు పొడిగిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని గుర్తుంచుకొని సర్పంచ్‌ల పదవీ కాలాన్ని ఏడాది పాటు పెంచాలని చిటికెల వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. తమ గ్రామ పంచాయతీకి దాదాపు 60 లక్షల రూపాయల బిల్లులు ప్రభుత్వం నుండి రావాలినస ఉన్నాయని వెంటనే వాటిని చెల్లించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, వసంత కృష్ణ గౌడ్, బొగ్గుల సురేష్ గౌడ్, పద్మ రాములు, లక్ష్మి యాదయ్య, తెల్ల మల్లదాసు, లక్ష్మమ్మ, శ్వేత, లక్ష్మి, శిరిష, ప్రవీణ్ , శౌ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ అభివృద్ధికి నిధుల కేటాయింపునకు ఆమోదం: చైర్మన్



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 27, ప్రభాత వార్త:** మున్సిపల్ వార్డుల్లో పలు అభివృద్ధి పనులకుగాను మూడు కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన శనివారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. పాలకవర్గం ఏర్పాటు అయ్యి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశంలో ఆయా వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులతో పాటు నూతనంగా చేపట్టే పనులకుగాను 3 కోట్ల రూపాయల నిధులు వెచ్చేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపినట్లు చైర్మన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్‌లో ప్రజల సౌకర్యాం మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ అభివృద్ధికి సహకరించిన కౌన్సిల్ సభ్యులకు, అధికారులకు, మున్సిపల్ సిబ్బందికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యుల సమావేశంలో కేక్‌కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. కమిషనర్ వేమన రెడ్డి చైర్మన్ కొండల్ రెడ్డితో పాటు సభ్యులకు శాలువా కప్పి అభినందించారు. చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిల్ సభ్యులు జి. మహేశ్ కురుమ, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, నల్లవెల్లి లక్ష్మీశేఖర్ ముదిరాజ్, బి. హరిప్రసాద్‌రావు, ఎస్. రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, బద్దం మమత, ఏఈ. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు: ఎంపీపీ



గురుకుల్ డిగ్రీ రెసిడెన్షియల్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొని మాట్లాడుతున్న ఎంపీపీ వై.సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 27, ప్రభాత వార్త:** క్రీడాపోటీల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో ఆత్మసైర్థ్యాం పెంపొందుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్‌లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా రెసిడెన్షియల్ డీగ్రీ కళాశాలలో ఏడవ స్టేట్ లెవల్ స్పోర్ట్స్ మీట్ శనివారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురుకుల సోషల్ వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ హన్మంతు నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే క్రీడల్లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. క్రీడల్లో రాణించే విద్యార్థులకు తల్లితండ్రులు, ఉపాధ్యాయులు ప్రొత్సహం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కె. శోభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**చేవెళ్ల, జనవరి 27 ప్రభాతవార్త :** నేడు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ జానీ మోయినోద్దిన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు చేవెళ్ల 33కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని చేవెళ్ల, ఇబ్రహింపల్లి, దామరగిద్ద, న్యాలట, రామన్నగూడ, సింగప్పగూడ గ్రామాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్‌ను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు దీనిని గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.



నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

## యాద్గార్‌పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**కీసర, జనవరి27, ప్రభాతవార్త:** తిమ్మాయిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మాల్లరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు అధిక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడానికి మరింత కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు పిడిశెట్టి పెంటయ్య, పుట్ట రాజు ముదిరాజు, పంచాయతీ కార్యదర్శి గీత. మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ల భాగ్యమ్మ, వార్డు సభ్యులు శ్రీశైలం, శ్యామల, అంజిరెడ్డి, మల్లేష్, ఈశ్వరయ్య, బిల్ కలెక్టర్ చొక్కపురం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



నాగారం మున్సిపల్ సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, జనవరి27, ప్రభాతవార్త:** నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సాదారణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంవత్సర సంఘం నిధుల నుండి 1 కోటి 27 లక్షలు, సాదారణ నిధుల నుండి 1 కోటి 70 లక్షలు, పట్టణ ప్రగతి నిధుల నుండి 57 లక్షల 60 వేల రూపాయలతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇతర నిర్వహణ పనుల కొరకు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ చైర్మన్‌గా 4 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి పాలక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్‌కుమార్, వైస్ చైర్మన్ బండారి మల్లేష్, మేనేజర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్‌గౌడ్, గూడూరు సబిత ఆంజనేయులుగౌడ్, మోకు రేణుక జగన్‌మోహన్‌రెడ్డి, దివ్య, కౌకుట్ల మమత క్రిష్ణరెడ్డి, ఎలిజాల అశోక్, సరిత గోక కళావతి, బుదవరం తిరువెంగళలక్ష్మీ, అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంత్‌రెడ్డి, కొమురెల్లి అనిత, కొట్టె దివ్య దయాకర్, ర్యాల ప్రియాంక, మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బుదనాపురం శ్రీనివాస్, పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్, అన్నంరాజు సుమిత్ర, కో ఆప్షన్ సభ్యులు స్వప్న, ఆదం షఫిక్, ఎండి రఫియా తదితరులు పాల్గొన్నారు.

## పోచారం మున్సిపల్ సిబ్బందికి పారిశుద్ధ్య కిట్ల పంపిణీ



పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిబ్బందికి సబ్బు, నూనెలతో కూడిన కిట్లను పంపిణీ చేస్తున్న చైర్మన్ కొండల్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 27, ప్రభాత వార్త:** మున్సిపల్ కార్మికుల సంక్షేమం కొరకు తన వంతు సహకారం ఉంటుందని చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం మున్సిపల్ సిబ్బందికి సబ్బులు, నూనె, చేతి గ్లౌజులు తదితర వస్తు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులను సక్రమంగా చేయడం ద్వారానే పచ్చదనం, పరిశుభ్రత నెలకొందని అన్నారు. వారి సేవలు కొనియాడదగినవని అన్నారు. మున్సిపల్ సిబ్బంది అందరికి సబ్బులు, నూనె తదితర సామాగ్రితో కూడిన కిట్లను చైర్మన్ ఆయా వార్డుల కౌన్సిలర్ల చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేశారు. కమిషనర్ పి. వేమన రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్యానాయక్, ఆయా వార్డుల కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, సిహెచ్. రాజశేఖర్, నర్రి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యాలాల నూతన ఎస్ఐగా శంకర్

**యాలాల జనవరి 27, ప్రభాతవార్త:** యాలాల నూతన ఎస్ఐగా శంకర్ శనివారం భాద్యతలు చేపట్టారు. సుమారు రెండేళ్లుగా యాలాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన ఎ.అరవింద్‌కు ఇటీవలే తాండూరు పట్టణ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో బొంరాస్‌పేట్ పిఎస్‌లో పనిచేసినఎస్ఐ శంకర్‌ను పోలీస్ ఉన్నతాధికారులు యాలాల పిఎస్‌కు బదిలీ చేశారు. యాలాల ఎస్ఐగా భాద్యతలు చేపట్టిన శంకర్ శనివారం వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రవీందర్‌రెడ్డిని అదేవిధంగా తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడును మర్యాదపూర్వకంగా కలిశారు. యాలాల పిఎస్ పరిధిలో శాంతి భద్రతలప రిరక్షణకు కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంతో పాటు, చట్టవ్యతిరేకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



జిల్లా అడిషనల్ ఎస్పీని కలిసిన యాలాల ఎస్ఐ

# మున్సిపల్‌ని అభివృద్ధి చేయడంలో దూసుకుపోతా

### మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

**కీసర, జనవరి27, ప్రభాతవార్త:** దమ్మాయిగూడ మున్సిపల్‌ని అభివృద్ధి చేయడంలో దూసుకుపోతానని మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సాదారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఇంటి పన్నులు వసూలు చేయుటకు హ్యాండ్ హెల్త్ మిషన్స్ కొనుగోలు చేయుటకు, రిపేర్ల నిమిత్తము మున్సిపల్ సాదారణ నిధుల నుండి 2,47,930, ఎంబి బుక్స్ కొనుగోలు చేయుటకు మున్సిపల్ సాదారణ నిధుల నుండి 2,47,930, ప్రజాపాలన కార్యక్రమాల ఏర్పాట్ల నిమిత్తము మున్సిపల్ సాదారణ నిధుల నుండి 5,12,072, హెచ్ఏపిసిఏ సంస్ద నుండి పారిశుద్ధ్య సామాగ్రి కొనుగోలు నిమిత్తము మున్సిపల్ గ్రీన్ బడ్జెట్ నిధుల నుండి 3,18,340 హరితహరం సామాగ్రి కొనుగోలు నిమిత్తము మున్సిపల్ గ్రీనన బడ్జెట్ నిధుల నుండి 50,150లతో పలు అభివృద్ధి చేయుటకు పలు తీర్మాణాలు చేయడం జరిగిందన్నారు. పాలకవర్గ 4 సంవత్సరాలు పూర్తి చేసుకుని 5వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, మున్సిపల్ కమీషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లకు, కో ఆప్షన్ సభ్యులందరికి శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ నాలుగు సంవత్సరాలు దిగ్వి జయంగా పూర్తి చేసుకున్నందుకు మున్సిపల్ పట్టణ ప్రజలకు



మున్సిపల్ సాధారణ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, డిఈఈ చిరంజీవులు, మేనేజర్ వెంకటేశం, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, మంగళపురి వెంకటేష్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, వరగంటి వెంకటేష్, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గోగుల సరిత, గురువెల్లి వెంకటరమణ, పాం డాల అనురాధ యాదగిరిగౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, మెర మోనిక నరహరిరెడ్డి, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వడియాల రజిని, వహిదా ఖాజామియా, శానిటరీ ఇన్స్‌పెక్టర్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యాచారంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి పర్యటన

**యాచారం జనవరి27, ప్రభాతవార్త :** ఆదివారం మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటించనున్నట్లు ఎంపిడివో విజయలక్ష్మి ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ...యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య, మల్కిజ్ గూడ , తుమ్మలో గూడ గ్రామాలలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి పనులపై పర్యటించనున్నట్లు తెలిపారు. ఒక కోటి 70 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొనున్నారు.

## గ్రామీణ బంద్ విజయవంతం చేయాలి

### వ్యకాస నాయకులు అంజయ్య



కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

**యాచారం జనవరి27, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంధు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యకాస నాయకులు అంజయ్య పేర్కొన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయుడబ్ల్యు, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... .బిజెపి ప్రభుత్వం పేదలకు సమస్యలు పరిష్కరించకపోగా సంపన్నులకు కొమ్ముకాస్తున్నారని దుయ్యబట్టారు. నిత్య వసరాల ధరలు అకాశన్నంటాయని వాటిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. దీంతో ఫిబ్రవరి 16న నిర్వహించే గ్రామాల బంధును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు తావు నాయక్, సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్, మండల మాజీ వైఎస్ ఎంపిపి శ్రీమాన్ నారాయణ, దర్మన్న గూడ సర్పంచ్ భషయ్య, ఐద్వా మండల కార్యదర్శి ఎం. అరుణ వ్యకాస మండల నాయకుల ఇందిరమ్మ, రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్ ఆంజనేయులు, వ్యకాస జిల్లా నాయకులు, జంగయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జంగయ్య పాల్గొన్నారు.

## నేడు పలు ప్రాంతాల్లో కరెంటు కోత

**శంషాబాద్ జనవరి27, ప్రభాతవార్త :** ఆదివారం ఉదయం 10 నుండి 1గంట వరకు వార్షిక నిర్వహణ కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సురేష్ రెడ్డి తెలిపారు. నిర్వహణ విద్యుత్ తీగల కింద చెట్ల కోత కోసం 33/11 కేవీ పెద్ద షాపూర్ కలాన్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సరఫరా నిలివేయనున్నట్లు తెలిపారు. పెద్దషాపూర్, పెద్ద షాపూర్ తండా, గండిగూడ, ఘంసీమియా గూడ, గండి గూడ, ఆటోనగర్, మదనపల్లి పాత తండా, మనదపల్లి కొత్త తండా, మదనపల్లి గ్రామాలలో విద్యుత్ సరపరా అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని సూచించారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**ఆదిభట్ల జనవరి27, ప్రభాతవార్త :** ఆదివారం మంగళపల్లి సబ్‌స్టేషన్ మరియు రామదాసు పల్లి సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ....ఈ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలైన బొంగులూరు ఎంపి పటేల్ గూడ, మంగళపల్లి సాహెబ్ గూడ, కొంగరకలాన్ , రాందాస్ పల్లి చింతపల్లి గూడ, మలిచెట్టి గూడ, శేరిగూడ, గ్రామాల గృహ, వాణిజ్య వ్యవసాయ వినియోగదారులకు పోచారం ఉప్పరిగూడ ఇండస్ట్రీయల్ వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని గమనించి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆదిభట్ల అవిశ్వాసంపై ఎమ్మెల్యే ఆగ్రహం

**ఆదిభట్ల జనవరి27, ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల మున్సిపాలిటీలో అవిశ్వాసంపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆయన సొంత పార్టీకి ద్రోహం చేయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలా చేసి వారికి మంచి భవిష్యత్తు ఉండాదని అబి. ప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులు అంబేద్కర్ అంత గొప్ప వారు కావాలి : సర్పంచ్



తోల్కట్ట గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పేద విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను పంపిణీ చేసిన సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్

**మొయినాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ అంత గొప్ప వారు కావాలని తోల్కట్ట సర్పంచ్ కనకమామిడి శ్రీనివాస్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పదవ తరగతి చదవుతున్న పేద విద్యార్థులకు తన సొంత డబ్బులతో ఆల్ ఇన్ వన్ బుక్స్‌ను పంపిణీ చేశారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏడాది తన సొంత ఖర్చులతో ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆనాడు అంబేద్కర్‌కు చదువుకోవడానికి డబ్బులు లేకపోయినా, ఆకలికి, అవమానానికి, అంటరానితనానికి గురైనా పట్టుదలతో చదువుకుని పైకి వచ్చి దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. ఆయన జీవిత చరిత్రను ఆధారంగా చేసుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులుపాల్గొన్నారు.

## నేడు పలు చోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మొయినాబాద్, జనవరి 27 ప్రభాతవార్త:** అజీజ్‌నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నిర్వహణ పరమైన పనులు కారణంగా అజీజ్‌నగర్ 33 బై 11కెవి లైన్‌లో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 10 మధ్యాహ్నం 12 మధ్య విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని మొయినాబాద్ విద్యుత్ ఆపరేషన్స్ ఏఈ బానోత్ హాము తెలిపారు. అలాగే వెంకటాపుర్ 11 కెవి ఫీడర్, తోల్కట్ట ఫీడర్, నాగిరెడ్డి గూడ ఫీడర్ పరిధిలో ఉదయం పది నుంచి 12 వరకు, 11కెవి నక్కపల్లి ఫీడర్‌లో మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన వివరించారు. ఈ కారణంగా అజీజ్ నగర్, వెంకటాపూర్, నాగిరెడ్డిగూడ, తోల్కట్ట, నక్కపల్లి గ్రామాలు, ఆయా పరిధిలోని అన్ని ఫాంహౌస్‌లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

# నందిగామలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం



నందిగామ మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు

**మాది ఫ్రెండ్లీ ప్రభుత్వం చేతల ప్రభుత్వం**

**కలిసి పని చేద్దాం ప్రగతి సాధిద్దాం**

**మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**నందిగామ, జనవరి 27, ప్రభాతవార్త**

విభేదాలు బేషజాలు కల్మషాలు పక్కనపెట్టి పార్టీకతీతంగా పనిచేసి ప్రగతికి బాటలు వేద్దామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన నందిగామలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురలు ప్రియాంకశివకుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా భావించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు. ప్రజాస్వా మ్య బద్ధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను మాటలతో కాకుండా చేతలతోనే నిరూపించినప్పుడే నిజమైన నాయకులుగా గుర్తింపు పొం దుతారు అని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేస్తుందని నైతిక విలువలు రాజకీయ విలువలు పెంపొందించే విధంగా పాలకులు పనిచేయాలని సూచించారు. ఎంపిపి ఎం ప్రియాంక ఆవేదనను అర్థం చేసుకుని మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనాన్ని త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టేందుకు శ్రీకారం చుడుతామన్నారు. నిధులు ఇచ్చే బాధ్యత నాది ప్రజాప్రతినిధులు కట్టించుకునే బాధ్యతను స్వీకరించాలని కోరారు. నందిగామ నుంచి నర్సప్పగూడక చేపట్టనున్న బీటి డబుల్ రోడ్డుకు పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ వైస్ ఎంపిపి మంజుల ఎంపిడివో బాల్‌రెడ్డి తహ సీల్దార్ అయ్యప్ప ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ దేపల్లె కుమార స్వామి గౌడ్, చంద్రపాల్‌రెడ్డి కాట్నాలత రమావత్‌రాజునాయక్ ఎన్కిరాల కళమ్మ కోఆప్షన్ సభ్యుడు ఎండి బేగ్ సర్పంచులు పాం దురంగారెడ్డి, జైకే నరసింహులు చిందం రాములలమ్మ బుయ్యని రజనీత వీరేందర్ గౌడ్ ఏపీవో కృష్ణారెడ్డి, ఎంఈవో కృష్ణారెడ్డి ఆయ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు కొన్న రైతులకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలి

**జిల్లా వ్యవసాయాధికారిని గీతారెడ్డి**



రికార్డులను తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి గీతారెడ్డి

**షాద్‌నగర్, జనవరి 27, (ప్రభాతవార్త) :** రైతులు ఎరువులు కొన్నప్పుడు ఫర్టిలైజర్ నిర్వహకులు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని, అదేవిధంగా ఈపీఓఎస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అమ్మాలని రంగారెడ్డిజిల్లా వ్యవసాయాధికారిణి గీతారెడ్డి అన్నారు. శనివారం జిల్లా వ్యవసాయాధికారిని గీతారెడ్డి ఫరూఖ్‌నగర్ మండల వ్యవ సాధికారి నిషాంత్‌కుమార్‌తో కలిసి పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లోని రికార్డులను, ఎరువులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులు ఎరువులు కొనేటప్పుడు దుకాణ యాజ మాని వద్ద రసీదు తప్పని సరిగా తీసుకోవాలని ఆమె సూచించారు. అదేవిధంగా రైతులకు అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు నిల్వ ఉంచుకోవాలని ఫర్టిలైజర్ యాజమానులను ఆదేశించారు. ఈ తనిఖీలలో ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయాధికారి నిషాంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేందర్



నియామక పత్రాన్ని అందుకుంటున్న కమిటి సభ్యులు

**తాండూరు, జనవరి 27, ప్రభాతవార్త :** సమైఖ్య హుమన్ రైట్స్ కౌన్సిల్(ఎన్‌హెచ్‌ఆర్‌సి) వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేం దర్‌రను నియమించారు. శంకర్‌పల్లిలోని సమైఖ్య హుమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌హెచ్‌ఆర్‌సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నరేందర్, తాండూరు మండల అధ్యక్షులుగా ఎస్ ప్రవీణ్‌కుమార్, మండల ఈసీ మెంబర్‌గా ఆర్ సునీల్‌కుమార్, మండల మహిళ ప్రధాన కార్యదర్శిగా ఎస్ అర్చనలను నియమించారు. ఈ మేరకు వారికి నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎస్‌హెచ్‌ఆర్‌సి జాతీయ, రాష్ట్ర కమిటికి కృతజ్ఞతలు తెలిపారు. భాధితులకు సత్వర న్యాయం అందేలా కృషి చేస్తామని అన్నారు.

## ఓల్డ్ ఎంఐజి కాలనీలో బస్తీ దర్శన్

**-పాల్గొన్న కార్పొరేటర్, అధికారులు**

**రామచంద్రాపురం, జనవరి 27, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ ఎంఐజి కాలనీలో శనివారం బస్తీ దర్శన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి భారతీ నగర్ డివిజ న్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి జలమండలి, ఇంజనీరింగ్ అధికారులతో కలసి బస్తీలో కలియతిరుగుతూ ప్రజల నుంచి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేట ర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి కాలనీలో ఇటీవల వేసిన డ్రైనేజీ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ అసరమైన ప్రాంతాల్లో రోడ్లు వేయాలని, అవసరమైన చోట డ్రైనేజీ లైన్‌లో అన్ని మ్యాన్ హోల్స్‌లకు ప్రతిపాదనలు చేయాలని సూచించారు జలమండలి ఏఈ సుబ్రమ ణ్యం, ఇంజనీరింగ్ డిఈ రమేష్, కాలనీ అధ్యక్షులు వెంకట్‌రా వు, కార్యదర్శి సుబ్బారావు, డైరెక్టర్లు నారాయణ, నీలకంఠ, డివిజన్ అధ్యక్షులు భాస్కర్ ముదిరాజ్, వార్డు సభ్యులు తిలా వత్, బిఆర్ఎస్ నాయకులు సంపత్, చిన్న, మహిళా అధ్యక్షు రాలు జ్యోతి పాల్గొన్నారు.

**థిన్ కిచెన్ దే ఆధిపత్యం**

2024లో అడుగుపెడుతున్నప్పుడు భారతదేశం అంతటా వంటశాలలు,గృహాలు నూతనత్వం కార్యాచరణసౌందర్యాలను అప్రయత్నంగా మిళితం చేస్తూ పరివర్తన దశకు చేరువలో ఉన్నాయి. ఈ ఖాళీలు వ్యక్తిగత అభిరుచులు సాంస్కృతికప్రభావాలను ప్రతిబింబించే శక్తివంతమైన కేంద్రాలుగా రూపాంతరం చెందుతాయి. రాబోయే సంవత్స రంలో వంటల దృశ్యాన్ని గృహడెనమిక్‌లను మార్చేధోరణులు విపరీతమైన పెరుగుదలకు దారితీస్తుంది.

### పూలవర్షం కురిపించిన పూర్వ విద్యార్థులు



నదిగామంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై పూలు చల్లుతూ స్వాగతిస్తున్న పూర్వవిద్యార్థులు

**నందిగామ, జనవరి 27, ప్రభాతవార్త** ఎమ్మెల్యే రాకతో పాఠశాల ప్రాంగణం పులకరించింది. చిన్నతనంలో విద్యాబుద్ధులు నేర్చుకుని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలకు 38 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా హైస్కూల్‌కి వచ్చిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు 1986 సంవత్సరం పూర్వ విద్యార్థులు పూలమాల వేసి శాలువాతో సన్మానించి శనివారం ఘనస్వాగతం పలికారు. తమ తోటి స్నేహితుడు వీర్లపల్లి శంకర్ పాఠశాలలో అడుగిడగానే పూర్వ విద్యార్థులు ప్రధాన ద్వారం నుంచి పాఠశాల వరకు గ్రీస్ కార్పెట్‌వేసి విద్యార్థులు పూలచల్లుతూ పూల వర్షం కురిపిస్తూ స్వాగతించారు. అనంతరం పాఠశాలలో ఉన్న సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే తనకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలకు రావడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. తను ఎమ్మెల్యే స్థాయి వరకు ఎదగడానికి కారణమైన హైస్కూల్ అభివృద్ధికోసం తన వంతు కృషి చేస్తామన్నారు. అంతకు ముందు తమ అభిమాన నేత రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి ప్రియాంక శివకుమార్‌గౌడ్, వైస్ ఎంపిపి మంజుల తులసిరామ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగా నరసింహులు మండల కాంగ్రెస్ ఇంచార్జి బాల్‌రెడ్డి ఎంపిసిటిలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి దేపల్లె కుమార్‌గౌడ్, ప్రదానోపాధ్యాయులు సుధాకరాచారిలు ఉన్నారు. ఎమ్మెల్యేకు స్వాగతించిన వారిలో పూర్వవిద్యార్థులు విట్టల్‌గౌడ్ గడ్డమీది యాదయ్య ధార యాదయ్య ఎస్ వెంకట్‌రెడ్డి అబ్దుల్‌గని కే మదన్‌మోహన్ లింగారెడ్డి వినయ్‌కుమార్ మల్లారెడ్డి హనుమంతు జనార్దన్‌రెడ్డి జంగయ్య గౌడ్, ఆర్ అంజయ్య చిందం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్‌స్టాప్ షెల్టర్ వద్ద బస్సులు ఆపాలి : ఎంపిటిసి



డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేసి ఎంపిటిసి సభ్యులు ఎస్.అశోక్‌రెడ్డి,పాల్గొన్న నాయకులు

**శామీర్‌పేట, జనవరి 27, ప్రభాతవార్త** హకీంపేట్ ఆర్టీసి డిపోకు చెందిన బస్సులు మజీద్‌పూర్ బస్‌స్టాప్ షెల్టర్ వద్ద ఆపకుండ దూరంగ డ్రైవర్లు రాజీవ్‌రహదారిన ఇష్టానుసారంగ బస్సులను ఆపుతున్నారని దీంతో విద్యార్థులు, ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని మజీద్‌పూర్ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డి ఆ డిపోకు చెందిన అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. శనివారం శామీర్‌పేట మండలం మజీద్‌పూర్ గ్రామ ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుంకి బిక్షపతి, తుంకి మల్లేశ్, నర్సింగ్‌రావు, మరి కొందరు నాయకులు కలిసి హకీంపేట్ ఆర్టీసి డిపోకు వెళ్లి ఆ డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్‌ను కలిసి మజీద్‌పూర్‌లో బస్టాప్ వద్ద బస్సులు ఆపకుండ ఇష్టానుసారంగ డ్రైవర్లు ఆపుతున్నారని దీంతో విద్యార్థులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డిపోకు చెందిన ఆర్టీసి బస్సులు తుర్కపల్లి, కొక్కండ-కొల్తూర్, వర్గల్ టెంపుల్, కొల్తూర్ రూట్ ఆర్టీసి బస్సుల డ్రైవర్లు మజీద్‌పూర్ బస్‌స్టాప్ వద్ద ఆర్టీసి బస్సులు ఆపటం లేదని వెంటనే సంబంధిత డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని, వెంటనే విచారణ జరిపి మజీద్‌పూర్ బస్టాప్ షెల్టర్ వద్ద ఆర్టీసి బస్సులు ఆపాలని తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. లక్షల రూపాయలు హెచ్చించి ఆర్టీసి బస్‌స్టాఫ్ వద్ద షెల్టర్ నిర్మించారని అన్నారు. ఆర్టీసి డ్రైవర్లు బస్‌స్టాప్ వద్ద ఆపకపోవటం ఎంత వరకు సబబు అని దూరంగ ఆపటం వల్ల విద్యార్థులు, ప్రయాణీకులు పరుగులు తీయాల్సి వస్తుందని ప్రమాదాలు జరిగే పరిస్థితి దాపురించిందని ఆర్టీసి డిపో మేనేజర్, సంబంధిత అధికారులు సందర్శించి విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఎంపిటిసి సభ్యుడు ఎస్.అశోక్‌రెడ్డి కోరారు. దీనికి డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్ స్పందిస్తూ డిపో మేనేజర్ దృష్టికి తీసుకవెళ్తానని, డ్రైవర్లు మజీద్‌పూర్ బస్‌స్టాఫ్ షెల్టర్ వద్దనే ఆపటానికి డిపో నుంచి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారని ఎంపిటిసి అశోక్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తుంకి మల్లేశ్,తుంకి బిక్షపతి, నర్సింగ్‌రావు, మరి కొందరు తెలిపారు. మజీద్‌పూర్ వద్ద ఆర్టీసి బస్సుల సమస్యను పరిష్కరించాలని కోరారు. కొన్ని డిపో బస్సులు కూడ రాజీవ్‌రహదారిన కాకుండ మజీద్‌పూర్ గ్రామం లోపలి నుంచి నడపటానికి తగు చర్యలు తీసుకోవాలని వారు ఆర్టీసి అధికారులను కోరారు. ఈ విషయంపై ఆర్టీసి రీజినల్ మేనేజర్‌కు కూడ ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే మజీద్‌పూర్‌లో ఆర్టీసి సమస్యను పరిష్కరించాలని ఆర్టీసి అధికారులను ఎస్.అశోక్‌రెడ్డి కోరారు.





ఏయూలో అనురాగ్‌సెట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ బాలాజీ, సీఈఓ నీలిమ తదితరులు

## ఫిబ్రవరి 11 నుంచి అనురాగ్ సెట్ ప్రవేశపరీక్ష

**ప్రతిభా విద్యార్థులకు రూ. 6.5 కోట్ల ఉపకార వేతనాలు**

**ఏయూలో నాణ్యమైన విద్య..10 ర్యాంకులకు పూర్తి రాయితీ**

**ఘట్‌కేసర్, జనవరి 27, ప్రభాతవార్త:** అనురాగ్ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 11 నుంచి అనురాగ్ సెట్ ప్రవేశపరీక్షల నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, సీఈఓ ఎస్.నీలిమలు తెలిపారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీలో శనివారం ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా అనురాగ్ సెట్ పోస్టర్‌ను విడుదల చేసిన వర్సిటీ రిజిస్ట్రార్ బాలాజీ, సిఇఓ సూర్యదేవర నీలిమలు మాట్లాడుతూ ఏయూలో ఫిబ్రవరి 11 నుంచి జరిగే అనురాగ్‌సెట్ (ఇంజనీరింగ్-అగ్రికల్చం-నర్సింగ్) కోర్సులకు సంబంధించి ఉచిత ప్రవేశ పరీక్ష వివరాలను తెలియజేశారు. అనురాగ్ సెట్‌లో టాప్‌ర్యాంకులు పొందిన విద్యార్థులకు అర్హత, షరతుల మేరకు రూ.6.5 కోట్ల విలువైన ఉపకారవేతనాలు అందించడంతో పాటు మొదటి 500 మంది విద్యార్థులకు లాప్‌టాప్ కంప్యూటర్లు బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. 1 నుంచి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఫీజులో వంద శాతం రాయితీ ఉంటుందని ఒక్కొక్కరికి రూ.11 లక్షల 40 వేల స్కాలర్‌షిప్, 11 నుంచి 25 ర్యాంకులు పొందిన వారికి 50 శాతం ఒక్కొక్కరికి రూ.5లక్షల 70 వేలు, 26 నుంచి 100 ర్యాంకులు పొందిన వారికి 25 శాతం ఫీజు రాయితీతో రూ.2.85 లక్షలు స్కాలర్‌షిప్ అందిస్తామని పేర్కొన్నారు. ఎంసెట్‌లో 1 నుంచి 10 ర్యాంకులు, జేఈఈలో 1 నుంచి 50 వేలలోపు ర్యాంకులు పొందే విద్యార్థుకు రూ.5.70 లక్షలు, ఈఎసెట్ 10 వేల నుంచి 15 వేల లోపు ర్యాంకులకు పొందే వారికి, జేఈఈలో 50 వేల నుంచి 75 వేల లోపు ర్యాంకులు పొందేవారికి 25 శాతం రాయితీ రూ.2.85 లక్షలు అందింస్తామని తెలిపారు. స్పోర్ట్ కోటాలో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు ట్యూషన్ ఫీజులో వంద శాతం రాయితీతో కూడిన స్కాలర్‌షిప్ ఉంటుందని వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఎన్‌సిసి, ఇతర పెర్మార్మింగ్ ఆర్ట్స్‌లూ కూడా అడ్మిషన్లు వారికి స్కాలర్‌షిప్‌లను అందించనున్నట్లు వారు వివరించారు. ప్రభుత్వ జూనిమర్ కళాశాలల్లో ఇంటర్ విద్యార్థులకు ఈఎసెట్‌లో 20 వేల ర్యాంకులు పొందిన విద్యార్థులకు 50 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. ఏయూలో చదివిన విద్యార్థులకు ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థలు టిసిఎస్, కాగ్నిజంట్, విప్రో, ఇన్ఫోసిస్, వర్టుస, అమెజాన్ వంటి కంపెనీల్లో ఉద్యోగాలు లభించాయని ఒక్కో కంపెనీ దాదాపు 250 మంది విద్యార్థుల చొప్పున ఈసంవత్సరంలో మొత్తం వెయ్యి మంది విద్యార్థులను నియమించుకున్నాయని వివరించారు. ఏయూలో 500 పైగా విద్యావేత్తలు, 200కు పైగా డాక్టరేట్స్ పర్యవేక్షణలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారని, అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టోరల్ ప్రోగ్రామ్‌లను ఇంజనీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్, అగ్రికల్చరల్ సైన్సెస్, లిబరల్ ఆర్ట్స్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ 2023 ఫార్మసీలో 81, ఇంజనీరింగ్‌లో 101-150 బ్యాండ్, యూనివర్సిటీ 101-150 బ్యాండ్ నమోదు అయి ఒదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ డీన్ వి.విజయ్‌కుమార్, ఎగ్జామినేషన్స్ డీన్ ముత్తారెడ్డి, అడ్మిషన్స్ డీన్ మహిపతి శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి అభినందనీయం

**-ప్రభుత్వానికి మంజీర రైతు కృతజ్ఞతలు**

**సదాశివపేట, జనవరి 27, ప్రభాతవార్త:**

ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన జేఏసి చైర్మన్, ప్రొఫెసర్ కోదండరాంకు ఎమ్మెల్సీ పదవి కేటాయించడం అభినందనీయమని, కోదండరాంకు ఎమ్మెల్సీని అందచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ మంజీర రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల పృథ్వీరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. శనివా రం సదాశివపేటలోని రైతు సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రైతు సమాఖ్య నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ సాధనలో కీలకంగా వ్యవహరించిన కోదండరాంకు సరైన పదవి అప్పగించారని కొనియాడారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య నాయకులు పి రవిం దర్, డి జైపాల్, పి బస్వరాజ్, పి రాంరెడ్డి, విశ్వనాథం, ఈశ్వ ర్‌రెడ్డి, పరశురాం, లింగం తదితరులు పాల్గొన్నారు.





మేడ్చల్ నియోజకవర్గ ముఖ్య నాయకలతో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు

## 29 నుంచి 31వరకు విజయోత్సవ సభలు

**ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 27, ప్రభాతవార్త**

అసెంబ్లీ ఎన్నికల్లో ఇటీవల విజయం సాధించి నందున మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల,మున్సిపాల్టీల వారీగ విజయోత్సవ సభ సన్నాహక సమావేశాలు నిర్వహించాలని పార్టీ నాయకులు నిర్ణయించారు. శనివారం మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధ్యక్షతన బోయినపల్లిలోని క్యాంపు ఆఫీస్‌లో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ విజయోత్సవ సన్నాహక సభలు మూడు రోజుల పాటు శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా సిఎంఆర్ పంక్షన్‌హాల్‌లో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 29వ తేదీన మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలు,మేడ్చల్ మున్సిపాల్టీల సభ జరుగనున్నట్లు తెలిపారు. 30వ తేదీన శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాలు, తూంకుంట మున్సిపాల్టీల సభ జరుగుతుందన్నారు. 31న కీసర మండలం, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాల్టీల సభలు నిర్వహించటం జరుగనున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాంపు ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆయా మండలాల, మున్సిపాల్టీల ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొన్నారు. అయితే ఇక ఘట్‌కేసర్, పోచారం, ఫీర్జాదిగూడ, బోడుప్పల్, జవహర్‌నగర్ ప్రాంతాల విజయోత్సవసభలు ఆ తరువాత నిర్వహించే అవకాశం ఉందని పార్టీ వర్గాల నుంచి సమాచారం.

## నాణ్యతలేని, ప్రమాదకరమైన హోర్డింగ్‌తో ఆందోళన

**-జిల్లా బస్సులు పట్టణంకు వచ్చేలా చర్యలు**

**-ఆదాయంపైనే కాదు ప్రజలకు ఇబ్బందుల తీర్చాలి**

**ఘట్‌కేసర్, జనవరి 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలో అడ్డగోలుగా హోర్డింగ్స్ ఏర్పాటు చేస్తుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పాత జాతీయ రహదారి డివైడర్‌పై పలు చోట్ల ఏర్పాటు చేస్తున్న నాణ్యత లేకుండా హోర్డింగ్స్‌ను శనివారం ఆయన పరిశీలించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదాయం కోసం హోర్డింగ్స్ నిర్వహకులను ప్రోత్సహిస్తూ ప్రజల భద్రతను విస్మరిస్తున్నారని ఆరోపించారు. రహదారి వెడల్పు తక్కువంగా ఉన్నప్పటికి పలు మలుపుల వద్ద భారీ హోర్డింగ్స్ నిర్మాణం చేస్తున్నారని దీంతో ఈదురు గాలులు, భారీ వాహనాలు వచ్చినప్పుడు ప్రమాదాలు జరిగే ఆస్కారముందన్నారు. యంనంపేట్ చౌరస్తాలో హెచ్‌ఎండిఏ జ ంక్షన్ పరిధిలో మున్సిపల్‌కు అధికారం లేకున్నా కమాన్ హోర్డింగ్‌కు అనుమతి ఇచ్చి అక్రమాలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే మల్లారెడ్డి సహకరిస్తున్నారని విమర్శించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని జిల్లా బస్సులు రాకపోవడంతో బైపాస్ చౌరస్తా నుంచి ప్రజలు నడుచుకుంటూ లేదా ఆటోల ద్వారా ఇళ్లకు చేరుకోవాల్సి వస్తుందన్నారు. జిల్లా బస్సులు బస్‌టెర్మినల్, అంబేద్కర్ చౌరస్తా ఎదులాబాద్ రోడ్డు మీదుగా వియూపి వద్ద జాతీయరహదారిపై వెళ్లేలా మున్సిపల్, ఆర్టీసీ, పోలీసు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బస్సులు పట్టణంలోకి రాక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా ఆదాయం కోసం నాణ్యత లేని హోర్డింగ్‌లను ఏర్పాటు చేయించడం మున్సిపల్ కమీషనర్, పాలకవర్గానికి తగదని యాదగిరియాదవ్ పేర్కొన్నారు.



రహదారి మధ్యలో ప్రమాదకరంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌ను పరిశీలిస్తున్న మాజీ సర్పంచ్ యాదగిరియాద



గంజాయి సంఘటన వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాములు

## గంజాయి తరలిస్తున్న ముగ్గురి అరెస్టు

**కొడంగల్ రూరల్, జనవరి 27 (ప్రభాతవార్త)ః** గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవని కొడంగల్ సీఐ రాములు హెచ్చరించారు. కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లిలో శుక్రవారం పట్టుబడిన గంజాయి కేసు వివరాలను శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో సీఐ వెల్లడించారు. మండలంలోని రావుల్‌పల్లి చెక్‌పోస్టు సమీపంలో శుక్రవారం ఎస్సై భరత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, పోలీసులు నరేందర్‌రెడ్డి, కృష్ణ, బాబులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కర్నాటక నుంచి కొడంగల్ వైపు ద్విచక్రవాహనంపై వస్తున్న కర్నాటక రాష్ట్రం మోదిన గ్రామానికి చెందిన హుసేనప్ప, నాగరాజు, కొడంగల్ మండలం రావుల్‌పల్లికి చెందిన దస్తప్పలపై అనుమానం రావడంతో తనిఖీ చేయగా ఓ బ్యాగులో రెండు కిలోల గంజాయి లభించినట్లు తెలిపారు. దీంతో ముగ్గురిని కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా గత ఆరు నెలలుగా కర్నాటక నుంచి గంజాయిని తీసుకొచ్చి కొడంగల్ పరిసర ప్రాంతాల్లో యువకులకు కిలో చొప్పున రూ.20వేలకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సంఘటనలో ముగ్గురిపై కేసులు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలతో పీడీ యాక్టు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై భరత్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్, పోలీసులు నరేందర్‌రెడ్డి, కృష్ణ, బాబులను సీఐ అభినందించారు.

## ఆత్మరక్షణకు కరాటే అవసరం : సిఐ



కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్ధులకు ప్రశంసా పత్రాలు అందిస్తున్న సీఐ,ఎస్సై

**కొడంగల్,జనవరి 27ప్రభాతవార్త** ఆత్మరక్షణ,శరీర దృఢత్వంతో పాటు మానసికోల్లాసానికి కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని సీఐ రాములు,ఎస్సై భరత్‌రెడ్డి అన్నారు.కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ కాన్వెంట్ ప్లే హైస్కూల్‌లో తెలంగానా నాంచాక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాస్టర్ మరోహర్,వైస్ ప్రసిడెంట్ గంటి సురేష్‌కుమార్ అద్వర ంలో శనివారం విద్యార్ధులకు తైక్వాండో కరాటే పోటీలను నిర్వహించారు.పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్ధులకు సీఐ రాములు, ఎస్సై భరత్‌రెడ్డిలు ప్రశంసా పత్రాలను అందించారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు ముఖ్యమంగా విద్యార్దినిలకు పలు సూచనలు చేస్తు ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలన్నారు.నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి చిన్నతనం నుంచే శారీరక దృఢత్వం మానసిక దృఢత్వంతో పాటు యోగ తదితర వాటితో ఏకాగ్రత సాధ్యమవు తుందన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డి.నరేష్‌రాజ్,వార్డెన్ రాజు,పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్దులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-150 మందికి పరీక్షులు..మందుల పంపిణీ**



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 27, ప్రభాతవార్త:** ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో శనివారం కిమ్స్-సన్‌సైన్ ఆసుపత్రి సౌజన్యంతో శ్రీవిద్యాఆసుపత్రి-పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. 150 మందికి బిపి, రక్తపరీక్షలు, 2డిఈకో చేసి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు విచ్చేసి శిభిరాన్ని ప్రారంభించారు. గుండె వైద్యులు ప్రశాంత్, శ్రీధర్ కస్తూరి, దాసారపు శ్రీనివాస్, సుమలత, సిబ్బంది 30 మంది రోగులకు పరీక్షలు చేశారు. శ్రీవిద్యాపౌండేషన్ అందిస్తున్న సామాజిక వైద్య సేవలను ఎమ్మెల్యే అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కడుపొల్ల మల్లేశ్, కుతాడి రవీందర్, మేకల పద్మారావు, మాజీ సర్పంచ్ రూప్‌సింగ్‌నాయక్, సొసైటీ డైరక్టర్ ధర్మారెడ్డి, నాయకులు బిక్కునాయక్, రామోజీ, అంజనేయులు, ముత్యాలుయాదవ్, శ్రీరాములు, బుచ్చిరెడ్డి, కృష్ణ, వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం

**రైతు సంఘం,బికెఎంయు నిరసనలు**

**శామీర్‌పేట, జనవరి 27, ప్రభాతవార్త**

రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని దీన్ని నిరసిస్తూ శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు సంఘం, బికెఎంయు నాయకులు నిరసనలు తెలియజేశారు. శనివారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద మేడ్చల్ జిల్లా రైతు సంఘం, బికెఎంయు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి, జిల్లా రైతుసంఘం ఉపాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్, జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మా, జిల్లా ప్రధాన కార్యదర్శి సామల వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ ఫిబ్రవరి 16న గ్రామీణ బంధు సమ్మె జరుపుతున్నందున జయప్రదం చేయాలని కోరారు. రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు కార్మిక సంఘం, మిగతా సంఘాలు, అసంఘితిత కార్మికులు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. సంయుక్త కిసాన్‌మోర్చ దేశవ్యాప్తంగ పిలుపును ఇవ్వటం జరిగిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టి.రాములుగౌడ్, ఎఐకెఎస్ జిల్లా కోశాధికారి పి.చంద్రయ్య, సహాయ కార్యదర్శి డి.జంగయ్య, చైతన్య, ఎన్.డి.భూమయ్య, బి.వెంకటేశ, ఎం.సురేశ్‌లు పాల్గొన్నారు. ఆ తరువాత గీతపనివారల సంఘం 2024క్యాలండర్‌ను గీతపనివారల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పాల్గొని ఆవిష్కరించారు.

